మాట్లాడుతున్నడీ ఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

- డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 2: ఈనెల 12 న సోమవారం నిర్వహించే జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని విజయ వంతం చేయాలని డీఎంహెచ్‌వో సుధాకర్ లాల్ కోరారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరో గ్యశాఖ కార్యాలయంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణాధి కారులకు కార్యక్రమంపై అవగాహన కల్పిం చినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమం ద్వారా వందశాతం మాత్రల పంపిణీ జరగాలని సూచించారు. కార్యక్ర మంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవి కుమార్‌నాయక్, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధి కారి కృష్ణమోహన్, డీపీవో రేణయ్య, డాక్టర్లు ప్రవలిక, ప్రమీల, విద్యాసాగర్ పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్నడీ సీసీబీమే నేజర్‌శేఖర్

లింగాల, ఫిబ్రవరి 2: డిజిటల్ లావాదే వీలను రైతులు సద్వినియోగం చేసుకోవా లని డీసీసీబీ మేనేజర్ శేఖర్ అన్నారు. శుక్ర వారం మండలంలోని సూరాపూర్, లింగాల రైతు వేదికల్లో డీసీసీబీ రైతు ఖాతా దారులకు డిజిటల్ లావాదేవీలపై అవగా హన కల్పించారు. డీసీసీబీలో అకౌంట్ తెరిచి 18-50 ఏండ్లలోపు వ యస్సు కలి గిన ఖాతాదారులు రూ.436 చెల్లిస్తే రూ.2లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే 50-70సంవత్సరాలు వయస్సు కలిగిన వారు ప్రధానమంత్రి సురక్షా యోజన ద్వారా రూ.20 చెల్లిస్తే ప్రమాద బీమా రూ.2లక్షలు వర్తిస్తుంద న్నారు. అచ్చంపేట డీసీసీబీలో ఏడాది కాల పరిమితికి పంట రుణాలు మంజూరు చేసి 7శాతం సాధారణ వడ్డీ వసూలు చేస్తు న్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ ఫీల్డ్ అధికారి మోహన్, సూపర్‌వైజర్ వెంటకయ్య, శ్రీని వాస్, సుధాకర్ పాల్గొన్నారు.

దక్షిణ భారత సైన్స్‌ఫెయిర్‌లో
కందనూలు విద్యార్థి ప్రతిభ

బహుమతిఅ ందుకుంటున్నసా యిస్వాతిక్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 2: దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శన(సైన్స్‌ఫె యిర్)లో తెలకపల్లి కేకే రెడ్డి ఉన్నత పాఠ శాల 9వ తరగతి విద్యార్థి సాయిస్వాతిక్ రూపొందించిన బహుళార్థ సాధక వ్యవ సాయ పరికరానికి ద్వితీయ బహుమతి లభించింది. బెంగుళూరుకు చెందిన విశ్వే శ్వరయ్య మ్యూజియం, ఏపీ విద్యాశాఖ సంయుక్తంగా విజయవాడలో గత నెల 28నుంచి నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శ నలో నేల తేమశాతాన్ని గుర్తించి, అవసర మైన నీటి సరఫరా, పంట సంరక్షణ, జీవ శాస్త్ర ఎరువుల రవాణా తదితర పనులను సౌరశక్తి ద్వారా ఎలా వినియోగించవచ్చు అనే పరికరం ప్రాజెక్టుతో ప్రదర్శన ఇవ్వగా, పలువురు శాస్త్రవేత్తలను ఆకర్షించింది. రెండో బహుమతికి ఎంపికైన సందర్భంగా విద్యార్థి సాయిస్వాతిక్‌ను డీఈవో గోవింద రాజులు, సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అభినం దించారు.

6 నుంచి హజ్రత్‌ఖాజా బందెనవాజ్ ఉర్సు

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 2 : మండ లంలోని జీడిపల్లి గ్రామంలోని హజ్రత్‌ఖా జా బందేనవాజ్ 63వ ఉర్సుషరీఫ్ ఆదివా రం నుంచి మూడురోజుల పాటు నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు, గ్రామస్తులు శుక్ర వారం తెలిపారు. 6న మంగళవారం రాచా లపల్లి, వెంకటాపూర్, ఎల్లికట్ట, జీడిపల్లి, రేవల్లి, మార్చాల, కుర్మిద్ద, మాధారం, సిర్స వాడ గ్రామాల నుంచి గంధోత్సవం, 7న బుధవారం ఫాతేహాలు, కందూరు కార్యక్ర మం, సాయంత్రం దీపారాధన, 8న గురు వారం ఉదయం 6 గంటలకు దివ్యఖురాన్ పఠనంతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయ ని వారు పేర్కొన్నారు. ఇందుకు సంబంధిం చి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహ కులు తెలియజేశారు.

వరి పంట పరిశీలన

లింగాల, ఫిబ్రవరి 2: మండల కేంద్రం శివారులో యాసంగిలో సాగు చేసిన వరి పంటలను శుక్రవారం మండల వ్యవసా యాధికారి నాగార్జునరెడ్డి పరిశీలించారు. యాసంగిలో సాగు చేసిన వరి పంటలలో జింక్ లోపం వల్ల పైరు పెరిగే అవకాశాలు తక్కువగా ఉంటుందన్నారు. దీని నివార ణకు జింక్ సల్ఫేట్ 2గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. చీడ పీడలు ఆశిస్తే వ్యవసాయాధికారులు సల హాలు, సూచనల మేరకు మందులు పిచి కారీ చేసుకోవాలన్నారు.

నూతన కమిటీ సన్మానం

వెల్దండ, ఫిబ్రవరి 2 : మండల ముది రాజు సంఘం నూతన కమిటీని సింగి ల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షు లు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శులకు పూల మాల, శాలువాలతో సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER
★Profit! Profit! Profit! కల్వకుర్తిలో రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షలు క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319806

PLOT FOR SALE
★కల్వకుర్తి మున్సిపల్ లిమిట్స్‌లో 605 గజాల ప్లాట్ కేవలం రూ. 10 లక్షలు మాత్రమే మరియు ప్రతినెలా Rs. 10,000/- క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319807

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పంచాయతీరాజ్ చట్టాన్ని మారుస్తాం

- వేసవిలో తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు
- అచ్చంపేట సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, ఫిబ్రవరి 2:రాష్ట్రంలో పంచా యతీరాజ్ చట్టంలో మార్పులు తీసుకువస్తామ ని, వేసవిలో తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అచ్చంపేట ఎ మ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం అచ్చంపేట ఎంపీపీ శాంతాబాయి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల్లో సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. శాఖలవారీగా అధికారులు నివేదిక చదివి వినిపించారు. సర్పంచులు అభివృద్ధి ప నులకు సంబంధించి పెండింగ్ బిల్లులు చెల్లిం చాలని కోరారు. ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా చేప ట్టిన సీసీ రోడ్లు, గ్రామాల్లో ఆలయాల నిర్మాణా లు, అభివృద్ధికి సంబంధించి నిధులు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని సమస్య పరిష్కారం కోసం చ ర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవ ర్గంలో తాగునీటి సమస్య కోసం చిన్నచిన్న పనులు చేసుకోవడానికి రూ.1.80 కోట్లు కలె క్టర్ ద్వారా మంజూరైనట్లు తెలిపారు. పెండిం గ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, రోడ్లు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. మండల సమావేశాలకు రాని అధికారులపై కలె క్టర్‌కు నివేదిక పంపించాలని ఎంపీడీవో మధు సూదన్‌ను ఆదేశించారు. ఉపాధిహామీ పనులు చేసిన కూలీలకు 15 రోజుల్లో డబ్బులు చెల్లిం చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నా రు. మండలంలో ఏబీ స్విచ్‌ల అవసరాలను బ ట్టి నివేదిక తయారు చేయాలని ఏఈ ఆంజనే యులును ఆదేశించారు. అచ్చంపేట డిపోకు మినీ, పల్లెవెలుగు బస్సులు రానున్నట్లు తెలి పారు. అన్నిస్థాయిల అధికారులు ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ సమన్వాయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి విష యంలో పార్టీలకతీతంగా కలిసి పనిచేద్దామ న్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడం తో సన్మానం చేశారు. మండల సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వంశీ కృష్ణకు సన్మానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ టీసీ మంత్రియా నాయక్, అమరావతి, ఎం పీవో వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ రాజి రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

వందరోజుల పని కల్పించాలి

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి 2 : పేదలంద రికీ వంద రోజుల పని దినాలు కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మంది రంలో జాతీయ ఉపాధి హామీ పథకం 14వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం ఉపాధి పథకంలో పనిచేసే అధికారులు ఎమ్మెల్యేను పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ గౌడ్,ఏపీవో పర్వ తాలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారదర్శక పాలన అందించాలి

ఉపాధిహామీ పథకం ఆవిర్భావంస ందర్భంగా కేక్‌కట్ చేస్తున్నఅద నపుకలె క్టర్ కుమార్‌దీపక్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 2: గ్రామాల్లో ఏ సమస్యలు లేకుండా పారదర్శకమైన పాలన అందించేందుకు కృషి చేయాలని అదనపుకలె క్టర్ కుమార్‌దీపక్ ప్రత్యేకాధికారులను ఆదేశిం చారు. సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా శుక్రవారం సాయం త్రం కలెక్టరే ట్‌లో ఎంపీడీవోలు, ఎంపీవోలతో సమావేశం నిర్వహించారు. నూతనంగా నియమించిన స్పెషల్ ఆఫీసర్లు గ్రామంలో తాగునీరు, పారి శుద్యం, ఇతర సమస్యలు రాకుండా చూడా లని సూచించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా వందరోజుల పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకాధికారు లకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని రకా లుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలి పారు. జిల్లాలోని 20 మండలాల్లోని 461 గ్రామ పంచాయతీల్లో వందశాతం టాక్స్ వసూలు చేయాల్సిందిగా అధికారులను ఆదే శించారు. అదేవిధంగా మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ఆవిర్భావం సందర్భంగా అధికా రుల సమక్షంలో కేక్ కట్ చేశారు. సమావేశం లో జెడ్పీ సీఈవో ఉషా, డీఆర్‌డీఏ నర్సింహారా వు, డీపీవో కృష్ణ, అదనపు డీఆర్‌డీవో రాజేశ్వ రి, మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

చిరుతపులి దాడిలో పొట్టేలు మృతి

లింగాల, ఫిబ్రవరి 2: మండలంలోని పాత ధారారం గ్రామ శివారులోని అటవీ ప్రాం తంలో గత నాలుగు రోజుల క్రితం చిరుతపు లి దాడి చేసి పొట్టేలును చంపినట్లు శుక్రవా రం ఆలస్యంగా వెలుగు చూసింది. పాతధారా రం గ్రామానికి చెందిన నిమ్మల మహేశ్ గొర్రె ల కాపరి తన గొర్రెల మందను తీసుకొని మే తకు సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళ్లిన ట్లు తెలిపారు. అందులో నుంచి ఒక పొట్టేలు కనిపించకపోవడంతో రెండ్రోజులుగా గాలిం చగా శుక్రవారం పొట్టేలు కళేబరం అటవీ ప్రాంతంలో కనిపించినట్లు గొర్రెల కాపరి తెలి పారు. దీంతో విషయాన్ని అటవీ శాఖ బీట్ అధికారి శివాజీకి తెలియజేశానని, ఈ మేరకు ఘటనా స్థలాన్ని సందర్శించి పంచనామా నిర్వహించి చిరుతపులి దాడి చేసినట్లు నిర్ధా రించారని తెలిపారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో పులల సంచారం అధికంగా ఉందని, గొర్రెల, మేకల, పశువుల కాపరులు అటవీ ప్రాంతానికి వెళ్లవద్దని సూచించారు.

బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 2: మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ప్రత్యేకాధికా రులు బాధ్యతలు స్వీకరించారు. మండలం లోని కుడికిళ్ల, మొలచింతపల్లి జీపీలకు తాసీ ల్దార్ శ్రీకాంత్, ఎల్లూరు, బోడబండతండా జీపీలకు ఎంపీడీవో చెన్నమ్మ, అమరగిరి, ఎన్మ న్‌బెట్ల జీపీలకు డిప్యూటీ తాసీల్దార్ విష్ణువర్ధన్ రావు, లచ్చనాయక్‌తండా, ముక్కిడిగుండం, సింగవట్నం జీపీలకు మండల పంచాయతీ అ ధికారి మనోహర్, రామాపురం జీపీకి ఏఈ వెంకటేశ్వర్‌రావు, చింతలపల్లి, మాచినేనిపల్లి కి పీఆర్ ఏఈ శివకృష్ణ, నార్లాపూర్ జీపీ కి ఏఈ గోవర్ధన్‌రెడ్డి, సోమశిల, జావాయిపల్లికి ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ సాధిక్, అంకిరావుపల్లికి ఏఈ రవి బాధ్యతలు చేపట్టారు.

కోడేరులో..

కోడేరు, ఫిబ్రవరి 2: 22 గ్రామ పంచాయ తీల్లో శుక్రవారం ప్రత్యేక అధికారులు బాధ్య తలు చేపట్టారు. స్థానిక ఎంపీడీవో బాలచంద్ర సుజన్ కోడేరు, నార్యానాయక్‌తండా, బాడు గదిన్నె గ్రామాల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టగా ఎంపీవో శ్రావణ్‌కుమార్ మైలా రం, మాచు పల్లి, ముత్తిరెడ్డిపల్లి, రేకులపల్లి , ఏవో శ్రీరామ్ తీగలపల్లి, నాగులపల్లి, ఆంజ నేయులు ఏఈఈ తుర్కదిన్నె, రజిత గుండేవాల్యానాయ క్‌తండా, సైదులు తాసీల్దార్ బావా యిపల్లి, లక్ష్మీ ఏఈఈ టాకూర్‌తండా, వెంకటే శ్వర్‌రావు డీఈఈ నర్సాయపల్లి, నాగులపల్లి తండా, అంజద్ డీఈఈ ఎత్తం, కృష్ణయ్య ఏఈ జనుంపల్లి, జయలక్ష్మీ డీటీ రాజాపూర్, కొం డ్రావుపల్లి, భానుకిరణ్ పసుపుల, రవి ఏఈ ఈ సింగాయిపల్లి, బాలరాజు ఏఈ ఎర్రన్న బావితండాలో బాధ్యతలు స్వీకరించారు.

కొల్లాపూర్ : కుడికిళ్లలో బాధ్యతలు స్వీకరిస్తున్న తాసీల్దార్ శ్రీకాంత్

పెంట్లవెల్లి మండలంలో..

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 2: మండలంలోని జట ప్రోల్, కొండూరు గ్రామాలకు ఎంపీవో భరత్, పెంట్లవెల్లి, తడకలవారితండా గ్రామాలకు ఎం పీడీవో రామయ్య, గోప్లాపురం,శింగవరం గ్రా మాలకు తాసీల్దార్ హిమబిందు,మల్లేశ్వర ం, మంచాలకట్ట గ్రామాలకు ఆర్‌డబ్ల్యూ ఏఈ విజ య్‌గౌడ్,మాధవస్వామినగర్,యంగంపల్లితం డా గ్రామాలకు మిషన్‌భగీరథ ఏఈ రామాం జనేయులు బాధ్యతలు చేపట్టారు. కాగా ఆయా గ్రామాల్లో సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధిహామీ పథకం ఆవిర్భావ దినోత్సవం

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 2: ఉపాధి హామీ పథ కం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంట్రావుపల్లిలో కూలీలతో సమావేశం నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఎంపీడీవో కృష్ణయ్య మాట్లాడుతూ కూలీలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నద న్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 2 : నిరుపేద ప్రజలకోసం అమలు చేస్తున్న ఈజీఎస్ పథ కాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. అనంతరం ఉపాధిహామీ దినోత్సవాన్ని కూలీ లతో కలిసి నిర్వహించారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, ఫిబ్రవరి 2: అమ్రాబాద్ మండలంలోని జంగంరెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఎంపీడీవో రామ్మోహన్ శుక్ర వారం పరిశీలించారు. అదేవిధంగా ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చి 18 ఏండ్లు పూర్త యిన సందర్భంగా గ్రామానికి చెందిన ఉపాధి కూలీల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్ర మంలో ఎంపీవో వెంకటయ్య, ఎంపీటీసీ రామాంజనేయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, ఈసీ రేణయ్య పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, ఫిబ్రవరి 2: ఉపాధిపథకం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెద్దాపూర్ గ్రామపంచాయతీ కార్యా లయంలో ఉపాధిహామీ కూలీలతో కలిసి మిఠా యిలు పంచి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో సుదర్శన్‌గౌడ్ అన్నారు. ఈసీ రవిరాజు, టీఏ ఉమాపతి, కార్యదర్శి మహేశ్, కూలీలు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న ఉపాధి కూలీలు

కొల్లాపూర్‌లో.

కొల్లాపూర్, ఫిబ్రవరి 2: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా కొల్లాపూర్ మండలంలో వివిధ గ్రామ పంచాయతీల్లో వందరోజులు పూర్తి చేసుకున్న కూలీలను అధికారులు శుక్ర వారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మాచినేనిపల్లిలో పనులను అదనపు డీఆర్డీవో రాజేశ్వరి తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ డీవో చెన్నమ్మ, ఏపీవో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

అచ్చంపేటటౌన్/ ఉప్పునుంతల, ఫిబ్రవరి 2: అచ్చంపేట పట్టణంలోని వెంకటేశ్వర కాల నీలో నివాసముంటున్న మాధవరం వెంక ట్రావు(45) శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈయన వ్యక్తిగత అవసరాల నిమిత్తం కారులో హైదరాబాద్ వెళ్తుండగా తుక్కుగూడ వద్ద కంటైనర్ ఢీ కొట్టింది. ఈ ఘట నలో వెంకట్రావు అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కంటై నర్ డ్రైవర్ పరారీలో ఉన్నారని పోలీసులు తెలి పారు. ఇదిలా ఉండగా వెంకట్రావు ఉప్పునుం తల మండలంలోని తాడూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరేండ్లుగా ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. మృతునికి ఉపాధ్యాయురాలు భార్య, కూతురు ఉన్నారు.

వైద్యశిబిరం విజయవంతం

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 2: మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం మహ బూబ్‌నగర్‌కు చెందిన శ్రీహర్ష ఆస్పత్రి ఆధ్వ ర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. స్త్రీలకు సంబంధించిన వివిధ రకాల పరీ క్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్య క్రమంలో డాక్టర్ జావిద్, షైనీ, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్ హర్ష పాల్గొన్నారు.

సర్పంచులకు సన్మానం

వంగూరు, ఫిబ్రవరి 2 : మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, వార్డుసభ్యులను గ్రామాల ప్రజలు శుక్రవారం ఘనంగా సన్మా నించారు. చాకలి గుడిసెల గ్రామసర్పంచు పూజితరాజు, పొల్కంపల్లి సర్పంచు చిన్నయ్య, సర్వారెడ్డిపల్లి సర్పంచ్ బుజ్జీ, పోతారెడ్డిపల్లి సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి వార్డు సభ్యులను సన్మా నించారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 2: మండలంలోని పెద్దకారుపాముల పంచాయతీ శుక్రవారం స ర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానం చేశారు. కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ విష్ణు, మాజీ సర్పంచు శ్రీని వాసులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపస ర్పంచు ఎల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

పంటల రక్షణపై అవగాహన

తాడూరు, ఫిబ్రవరి 2 : మండలంలోని ఇంద్రకల్‌లో రైతులకు శుక్రవారం పంట రక్ష ణపై వ్యవసాయ విశ్వవిద్యాలయం చివరి సంవ త్సరం రావేఫ్ విద్యార్థులు అవగాహన కల్పిం చారు. పంటలో తెగుళ్లు- నివారణ చర్యలపై వివరించారు. సలహాలు, సూచనలు పాటిస్తూ పంటలు సాగు చేయాలని చెప్పారు.

మామిడితోటల డ్రమ్‌సీడర్‌పై అవగాహన

కొల్లాపూర్, ఫిబ్రవరి 2: మామిడి, జామతోటల్లో నీటి యాజమాన్య పద్ధతు లను సక్రమంగా పాటిస్తే అ ధిక దిగుబడి పొందవచ్చని ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవి ద్యాలయం-కృషి విజ్ఞాన కేంద్రం పాలెం-ఉద్యానశా స్త్రవేత్త డాక్టర్ ఆదిశంకర్ వెల్లడించారు. కొల్లాపూర్ డివిజన్ స్థాయి పండ్లతోటల సాగుపై రైతులకు ఎన్మన్‌బెట్ల రైతు వేదికలో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సంద ర్భంగా డాక్టర్ ఆది శంకర్,డివిజన్ ఉద్యాన అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ మామి డితోటల్లో ఎరువులు, నీటి యాజమాన్య పద్ధ తులను వివరించారు. మామిడిచెట్లకు చెదల నివారణ కోసం చెట్టుమొదళ్ల కు బోడోపేస్ట్‌తో పూత పూయాలని, దీంతో చెదళ్లు భా రీ నుంచి మామిడి చెట్లను కాపాడుకోవచ్చన్నా రు. పురు గుల మందుకు తోడుగా వేప నూనెను కలుపు కొని స్ప్రే చేయాలని వారు సూచించా రు. ఆయిల్‌పాం టెక్నికల్ మేనేజర్ ఫణికుమార్ మాట్లాడుతూ ఆయిల్‌పాం తోటలను దేశంలోని 14రాష్ట్రాల్లో విస్తృతంగా సాగు జరు గుతుందన్నారు. ప్రతి పంటకు నీరు కావాల్సిన పరిమాణాల్లోనే పెట్టాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో గత ఏడాదిలో 3500 ఎకరాల్లో ఆయి ల్‌పాం సాగు చేయగా, ఈఏడాది జిల్లాలో 5వేల నుంచి 6వేల ఎకరాల్లో సాగు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. అలాగే డ్రమ్ సీడర్‌తో నూ, వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడం మూలంగా రైతుకు ఎకరాకు రూ.10 వేల ఖర్చు ఆదా అవుతుందని కేవీకే శాస్త్రవేత్త రామకృ ష్ణ, వ్యవసాయాధికారి నాగరాజు వివ రించారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ నిరం జన్‌రావు, ఏఈవో శ్రీకాం త్, క్లస్టర్ ఆఫీసర్లు మహేశ్, అజయ్, మాజీ సర్పంచ్ నాగరాజు యాదవ్, ఎంపీటీసీ రజితభాస్కర్‌గౌడ్, సింగి ల్‌విండోడైరెక్టర్ కృష్ణ పాల్గొన్నారు.

ఎన్మన్‌బెట్లలో మాట్లాడుతున్నఆ దిశంకర్

యూనివర్సిటీ భూమి
హైకోర్టుకు కేటాయించడం తగదు

కొల్లాపూర్,ఫిబ్రవరి 2: రాజేంద్రన గర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవ సాయ అగ్రికల్చర్ యూనివర్సిటీకి చెందిన 100 ఎకరాల భూమిని హైకోర్టు నిర్మాణానికి కేటాయించడాన్ని జిల్లా బీఆర్ఎ స్వీ నాయకుడు డి.శేఖర్ శుక్రవారం ప్రకటనలో ఖండించారు. జీవో నెంబర్ 55ను తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో బయోడైవర్సిటీ దెబ్బ తినకుండా భవిష్యత్ రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధి కో సం వంగడాలు, విత్త నాలు, పలు వ్య వసాయ సంస్కరణల కోసం పరిశోధన కోసం వేలాది ఎక రాల భూమి అవసరం ఉన్నప్పటికీ, ఉన్న భూములను యూనివర్సిటీని సంప్రదించకుండా ఇచ్చిన జీవోనెంబర్ 55ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డి.శేఖర్ డిమాండ్ చేశారు.

హైవే పనులు ప్రారంభం

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 2 : మండలంలోని మార్చాలలో కాటన్ మిల్ బంగారు మైసమ్మ దేవాలయ సమీపంలో సోమశిల-నంద్యాల-తిరు పతి హైవే పనులు శుక్రవారం ప్రారం భమయ్యాయి. నేషనల్ హైవే ఏర్పాటు చేసేందుకు కావల్సిన ర హదారి పను లను సంబంధితశాఖ డీఈ ఈ, ఏఈలు పర్యవేక్షించారు. పనులు వేగ వంతం చేసేందుకు అవసరమైన సామ గ్రి యంత్రాలను త్వరలో సమకూర్చు తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

రేపు గురుకుల ప్రవేశ పరీక్ష

లింగాల, ఫిబ్రవరి 2: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో 2024-25 విద్యా సంవ త్సరంలో ప్రవేశానికిగానూ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 4న ఆదివారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో అర్హత పరీక్ష నిర్వ హించనున్నట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగం ట వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థు లు ఆన్‌లైన్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కేంద్రంలో 456మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు.

తండాకు బస్సు సౌకర్యం

వెల్దండ, ఫిబ్రవరి 2 : మండలం లోని గాన్‌గట్టుతండాకు ఆర్టీసీబస్సు రాకపోకలు ప్రారంభమయ్యాయి. శుక్ర వారం మొదటిసారిగా వచ్చిన ఆర్టీసీబ స్సును మాజీ సర్పంచ్ పత్యానాయక్, గ్రామస్తులు పూజలు చేసి ప్రారంభిం చారు. మహేశ్వరం డిపోకు చెందిన బస్సు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వస్తుందన్నారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞ తలు తెలిపారు.

ఎస్సై బాధ్యతలు స్వీకరణ

వంగూరు, ఫిబ్రవరి 2 : మండల కేంద